# ప్రతి జిల్లాలో 500 మంది విద్యార్థులకు చేయూత

**రాజంపేట, న్యూస్‌టుడే :** రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో 500 మంది విద్యార్థులకు తమ ట్రస్టు తరపున చేయూతను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు స్పందన ఫౌండేషన్ ఛైర్మన్, అమెరికా ఎన్ఆర్ఐ ఎన్. నాగేశ్వర రావు తెలిపారు. స్థానిక ప్రభుత్వ హైస్కూల్లో ఎంపిక చేసిన పేద విద్యార్థులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నోటుపుస్తకాలు, దుస్తులు, కాంపాక్స్, పాదరక్షకులు అందజేశారు. పదో తరగతి వరకు ఆ విద్యార్థుల ఫీజులను చెల్లించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ట్రస్టు ఛైర్మన్ నాగేశ్వరరావు అమెరికా నుంచి 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ స్పందన ఫౌండేషన్ ద్వారా రాష్ట్రంలోని 135 హైస్కూళ్లల్లో 2100 మంది విద్యార్థులకు పాఠశాలల ఫీజులతోపాటు, దుస్తులు, నోటుపుస్తకాలు, ఇతరత్ర అవసరాలను తీర్చుతున్నట్లు చెప్పారు. భవిష్యత్‌లో ప్రతి జిల్లాలో 500 మంది విద్యార్థులకు చేయూతనిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి జయరామయ్యానాయుడు, సి.ఐ. రవికుమార్‌రెడ్డి, ప్రాంతీయ వ్యాయామ తనిఖీ అధికారి భానుమూర్తిరాజు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్, హైస్కూల్ హెచ్ఎం పరిమళసుజనరంజని, షామీర్‌బాషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



**స్పందన ట్రస్టు తరపున విద్యార్థులకు దుస్తులు, నోటపుస్తకాలను అందజేస్తున్న భానుమూర్తిరాజు**